

తులాభారం

శ్రీఫిలింస్

నటీ నటులు

చలం	ఊర్వశి శారద
పద్మనాభం	శాంతకుమారి
కాంతారావు	నిర్మల
రమణారెడ్డి	రమాప్రభ
సాక్షి రంగారావు	సుంకర లక్ష్మి
మాడా వెంకటేశ్వరరావు	నీరజ
పొట్టి ప్రసాద్	సుజాత
కె. వి. చలం	విజయభాను
అర్జా జనార్ధనరావు	శాంతాదేవి

సాంకేతిక వర్గము

రచన	: రాజశ్రీ
పాటలు	: ఆత్రేయ. సి.నారాయణరెడ్డి. ఆరుద్ర, రాజశ్రీ
సంగీతం	: సత్యం
ఫొటోగ్రఫీ	: ఆర్. మధుసూదన్
ఎడిటింగ్	: వి. అంకిరెడ్డి
ఆర్ట్	: సోమనాథ్
స్టిల్స్	: పి. ఎస్. మూర్తి
మేకప్	: రమణ, నాగేశ్వరరావు
కాష్ట్యూమ్సు	: ఎమ్. కృష్ణారావు
పబ్లిసిటీ	: కళానికేతన్
ఆఫీసు ఇన్‌ఛార్జి	: డి. వి. రత్నారావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	: వి. రామారావు
స్టూడియో	: వీనస్
సహకార దర్శకత్వం	: ఎమ్. ఎ. రెడ్డి, ఎస్. ఎమ్. సంతానం
దర్శకత్వం	: పి. నాగాంజనేయులు
విడుదల	: శ్రీ ఫిలింస్.

సహాయకులు

దర్శకత్వం:
జి. రఘురామయ్య

ఎడిటింగ్ :
వి. రవికుమార్

మేకప్ :
వెంకటేశ్వరరావు

కాష్ట్యూమ్సు :
కోటేశ్వరరావు,
జానకిరాం

కెమెరా :
శెల్వం, రెడ్డి

[illegible]

పాటల పుస్తకం వెల : 15 పైసలు

కథా సంగ్రహం

జీవితమే తులాభారం
తూచేదీ ఆ దైవం
మంచీ చెడులను వడపోసి
తీసిన మమతల సారం—

మానవ జీవితం చాలా విచిత్రమైన ప్రయాణం. దారి పొడుగునా ఎన్నో పరిచయాలు, ఎన్నో స్నేహాలూ. ఎన్నెన్నో బంధాలూ —

అవి ఎన్నో ఆనందాలకూ, ఎన్నెన్నో ఆవేదనలకు దారి తీస్తుంటాయి.

వాటికి ప్రతిబింబాలే వేణు, రాధల పాత్రలు. నింగీ నేలకున్నంత దూరంలో వున్న వారిద్దరూ, పాలూ, తేనె వలే కలిసి పోతారు.

మనిషికీ, మనసుకూ వున్నంత సన్నిహితంగా ఒకరిలో ఒకరు అంతర్లీనమైపోతారు.

భగవంతుడు తానున్నానని నిరూపించుకునేందుకు, కొన్ని కొన్ని గారడీలు చేస్తుంటాడు. వాటిఫలితంగా ఒకో జీవితం పతనమై పోతుంది. ఒకో జీవితం పరిపూర్ణమై పోతుంది. ఇది ఏమైనా ఆ సృష్టికర్త కనవసరం. అందుకే అనుకున్నవి జరగవు అన్నీ. అనుకోనివి జరుగునుకొన్ని-పాల వెన్నెలలా ప్రకాశించే వేణు. రాధల జీవితాలతో విధి వింతగా ఆడుకుంటుంది. ఎన్నో పాత్రల రూపంలోవచ్చి, ఎన్నో పరిస్థితుల ఒత్తిడి తెచ్చి, వారిద్దరినీ విడదీసి, వికటాట్టహాసం చేస్తుంది.

ఆ బంగారు మనసుల మధ్య ఇనుపగోడలు కట్టేస్తుంది.

చట్టాలతో వాళ్ళ జీవన శకటాలను పట్టాలు తప్పించి పరిహసిస్తుంది.

సత్యం, ధర్మం, నీతి, న్యాయాలను గతి తప్పకుండా సమపాళ్ళతో తూచే దైవ హస్తం; ఆ పవిత్ర పాత్రలను ఎన్నో అగ్ని పరీక్షలకు గురి చేస్తుంది.

చిట్టచివరకు తానే కనికరించి, ఆ కుములిపోయిన హృదయాలలో కోటి దీపాలు వెలిగించి ఆశీర్వదిస్తుంది.

అది ఎలా ??

ఈ ప్రశ్నకు మాత్రమే కాదు: నవరసభరితమైన మానవ జీవిత నాటకానికే ఒక పరిపూర్ణ సమాధానం —

తులాభారం —

పాటలు

పాట నెం. 1

రచన : సి. నారాయణరెడ్డి   పాడినది : పి. సుశీల & కోరస్

మూగరాగాలలో ఎన్ని భావాలో ఆ
భావాలలో ఎన్ని గాయాలో
చెలిమి విలువ తెలియదు విడిపోయేవరకు
కలల విలువ తెలియదు కరిగేవరకు
అడుసులోతు తెలియదు అడుగు వేసేవరకు
వేసిన అడుగు తీయలేవు వేదన అయ్యే వరకు॥

మంచు ముసుగులో దాగిన పొద్దుపొడుపు ఆ
పొద్దుపొడుపు దిద్దిన కుంకుమ ఎరుపు ఆ
కుంకుమకై కలవరించు కోమలి హృదయం ఆ
హృదయంలో వేదనలకు లేదా అంతం ॥

తెల్లవారితే లోకం కళ్ళు విప్పుకుంటది.
పొద్దువాలితే లోకం నిద్దురపోతుంది ।
తెల్లవారినా । పొద్దువాలినా । నా
కళ్ళల్లో పెనుచీకటి కదలిపోను అంటుంది ।।

పాట నెం. 2

రచన : ఆత్రేయ   పాడినది : పి. సుశీల

పల్లవి॥ ఈ ఊరే నా యిల్లు
ఊరంతా నా వాళ్లు
ఉన్నోళ్ళు లేనోళ్ళు అందరు నా చుట్టాలు ।
కుమ్మరి సారెలు గిర గిర తిరగాలి
కమ్మరి కొలిమి కణ కణ లాడాలి ఓయ్ ।
ముత్తైదువలా ముగ్గులు వెయ్యాలి
యింటింట పండుగలే ఓయ్ ।

పచ్చని చేలల్లో కలుపులు తియ్యాలి ఓయ్ ।
పల్లెల బతుకుల్లో కల్లలు పోవాలి
చేరగ తినిపోయే మిడతల దోలాలి
పండాలి సిరిపంటలు ఓయ్॥

గోమాత భూమాత మనకుగన్న మా తల్లులు ఓయ్।
రైతన్న కూలన్న మా అన్నదమ్ముళ్ళు
కొండలు కోనల్లు గోదారి పరవళ్ళు
కనిపించు దేవుళ్ళు ఓయ్ ।

పాట నెం. 3

రచన : రాజశ్రీ పాడినది : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అమ్మాయి : ఏ వూరూ ఏ పేరూ
ఏందెహె నీ కథ చిన్నోడా

అబ్బాయి : నువ్వేమంటే అది నా వూరే
నువ్వేదంటే అది నా పేరే
ఏవూరో ఏపేరో ఎందుకు నీకెహె చినదానా॥

అమ్మాయి : అన్నాం పున్నాం తెలియదు నీ కని
అనుకున్నా నొకనాడు
అన్నీ తెలిసిన గడసరి నువ్వని
తెలిసెను నాకీనాడు
నాటకం ఆడేవులే – నా
మనసంతా దోచేవులే –

అబ్బాయి : చిలిపిగ నవ్వే కాటుక కళ్ళు
చిలికెను వలపుల జల్లు
కులుకూ పలుకూ హొగరూ వగరూ
మగవాళ్ళకు బంధాలా
ఉండనీ – నీ గుండెలో
ఏడడుగులు నీతో నడవనీ

అమ్మాయి : పారే ఏరూ వీచే గాలి
ఏమంటుందో చూడు

అబ్బాయి : నింగీ నేలా నిలిచే దాకా
నువ్వే నాకు తోడు
చేతిలో చెయి వెయ్యనీ

అమ్మాయి : ప్రతి పగలూ వెన్నెల కాయనీ॥

పాట నెం. 4

రచన : రాజశ్రీ పాడినది : పి. సుశీల

రాధకు నీవేరా ప్రాణం
రాధా హృదయం మాధవ నిలయం
ప్రేమకు దేవాలయం ॥

నీ ప్రియ వదనం వికసిత జలజం
నీ దరహాసం జాబిలి కిరణం
నీ శుభచరణం ఈ రాధకు శరణం
బృందావనికి అందము నీవే
రాసక్రీడకు సాక్షి నీవే
యమునా తీరం రాగాల సారం ॥

పాట నెం. 5

రచన : ఆత్రేయ　　　　పాడినది : పి. సుశీల,
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం & కోరస్

అతను　: దేవుడలోనే మానవుడేలా !
రాఘవమ్మా ! నా చెంతనాడేలనే
ఈ చింత నీ కోసమే
ఆమె　: మానవుడిలోనే దేవుడుంటే
ఓ రాజా ! ఉన్నాను నీ సీతగా
ఉంటాను నీ తోడుగా
అతను　: విరహాలు నన్ను దహియించుచుండగ
కురిపించవేల అనురాగ ధార
కులుకుల చినుకుల పన్నీటిజల్లు
ఆమె　: ఆనాటినుండి నీదాననేగా
ఈనాడు నీలో ఈ తొందరేలా
మనసున మమతలు నీ పూజకేలే ॥

పాట నెం. 6

రచన : ఆత్రేయ　　　　పాడినది : పి. సుశీల

నిద్దురపో బాబు
నిద్దురపో
నిద్దురలో కలతలు
మరిచిపో
చిరుగాలి నీ గాధ పాడిందిరా
మీ నాన్న చెవిలోన ఊదిందిరా
వచ్చారు నిన్ను మెచ్చారు – నిన్ను
ముద్దులతో ముంచెత్తి తబ్బిబ్బు అయ్యారు॥
కన్నీటి కడగళ్ళు కడతేరెరా
పన్నీటి పయనాలు సాగించరా
నా తండ్రి ఇదిగో మీ తండ్రి నిన్ను
దీవించుచున్నారు వెయ్యేళ్ళు వర్ధిల్లు

పాట నెం. 7

రచన : రాజశ్రీ　　　　పాడినది : నిత్యానందం, వసంత,
పిఠాపురం, ఎల్. ఆర్. అంజలి

బ్రహ్మం: వాణీ ! ప్రేమ రాణీ !
వినవేలా నా కథ
నిండు మనసు వుంటే
కలవాలి నా జత
వాణీ : ప్రేమ రాణీ॥
వాణి　: అ ! పొరుగింటి రాణిని మీరు
పట్టుకుంటారా ?

నా కళ్ళల్లోన కారం కొట్టి
ఘోరం చేస్తారా–ఇంతటి
ఘోరం చేస్తారా॥

బ్రహ్మం : వాణీ ! ఎవరో
రాణీ ! ఎవరో
వివరంగా తెలుసు
మనకు వివరంగా తెలుసు

వాణి : ఆఁ! మీ కేం తెలుసు– నిమ్మకాయపులుసు
మతిలేదని తెలుసు– మీకు
మతిలేదని తెలుసు

బ్రహ్మం : నాకు మతిలేదన్న గాడిద ఎవడు ?

రామ : ఓ రేయ్ !

బ్రహ్మం : ఎవడ్రా వాడు

రామ : మతిలేని గాడిద కోసం
ప్రతిమాటలు ఎందుకు వ్యర్థం
నా మాట వినవే కాస్త
నీకు రెక్కల మొగుణ్ణి తెస్తా॥

బ్రహ్మం : ఈ జన్మలో తేలేవు గ్యారంటీ

వాణి : హుఁ! ఇతగాడే నాకు
జతగాడు నాన్నా !
ఈ జన్మ కింతేలే

మతి లేకపోయినా
మనసుంది చాలు

బ్రహ్మం : హాఁ ! రిము జిము రిము జిము
నీ సొగసు
రెప రెపలాడే
నా వయసు
రెండూ కలిసి నిండుగ వుంటే
మన కీ లోకం బహాదూర్
నేనే నీకూ బహాద్దూ

రాణి : ఆఁ ! మళ్ళీ మళ్ళీ నా కొంగు పట్టుకున్నాడు
చేతులు గిల్లుతున్నాడు – అహా
వద్దన్నా కావన్నా వీడకున్నాడు
ప్రాణం తోడుకున్నాడు

వాణి : ఏడవకే ఏడవకే నా తల్లీ
ఏడిస్తే వాచేనూ నీ కళ్ళు
రాణి ! సారీ.... సారీ....

బ్రహ్మం : ఛ అబ్బ ఇద్దరి పేరలు యిప్పుడు
రూట్ క్లియర్‌గా వుంది.... సారీ
వెరీ సారీ క్షమించడమ్మా – అమ్మడూ

బ్రహ్మం : నా పెళ్ళాం భార్యా నీవే ఓసి నా వాణీ !

వాణి : నా మొగుడు పెనిమిటి నీవే ఓరి బ్రహ్మయ్యా

రామ : నా అల్లుడు గిల్లుడు నీవే ఓరి బ్రహ్మయ్యా

మా తదుపరి చిత్రం

బాలం సమర్పించు

శ్రీరమణ చిత్ర వారి

డూడూ బసవన్న